# చందా

"కాఫీ" అంటూ శ్రీమతి కేక పెడుతున్నా వినిపించుకోకుండా పేపరుబోయ్ పేపరేసాడేమోనని వీధి గుమ్మంలో కెళ్ళాడు హనుమంతు.

కాషాయ వస్త్రాలు ధరించిన నలుగురు వ్యక్తులు రసీదు పుస్తకాలు పట్టుకుని తన ఇంటివైపు రావడం గమనించి 'హారినాయనో!. . .ఎవరో చందాకోసం వస్తున్నట్లుంది. వీళ్ళుగాని అలివేణి కంటబడ్డారో తన కొంప కొల్లేరే' అనుకుంటూ గభాలున లోపలకొచ్చి దభాలున తలుపేసుకున్నాడు.

అతడలా హడలిపోడానికి కారణం తెలుసుకోవాలను కుంటే ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్ళవలసిందే.

హనుమంతు అలివేణి మెడలో తాళి కట్టి నేటికి ఏడేళ్ళవుతోంది. తను ఎలా వున్నా ఆమె మాత్రం అందాలరాశి. అపరంజిబొమ్మ. అందుకే కాణీకట్నం లేకుండా పెళ్లి చేసుకు న్నాడు. పెళ్లైన తొలిదినాల్లో దైవం పట్ల ఆమెకున్న భక్తిశ్రద్ధల్ని చూసి మురిసిపోయాడు. బీద బిక్కి పట్ల ఆమె కనపరిచే జాలికి చలించిపోయాడు. అయితే రాను రాను ఆమెలోని దయార్ద్రగుణాలు తన జేబుకి చిల్లులు చేయడంతో కాస్త ఇబ్బంది పడ్డాడు. ఏ అనాథ అయినా ముగింట్లోకొచ్చికట్టుకోడానికి ఓ కోక ధర్మం చేయండమ్మా అంటే చాలు ముందు వెనుక చూడకుండా వంటిమీద చీర ఒలిచి ఇచ్చేస్తుంది. మొన్నటికి మొన్న ఎవరో అన్నదానం చేసున్నామంటే వాళ్ళకి వెచ్చాలతోపాటు భారీగా డబ్బులు కూడా ముట్టచెప్పింది. దానగుణంలో ఇల్లాలుకర్ణుణ్ణి మించిపోవడంతో జీతంలో సగం దానధర్మాలకే సరిపోతోంది.

పెనిమిటి మాటలు విన్నదేమో "అదేమిటండీ అలా అంటారు. మంచి పని ఎవరు ఎక్కడ చేసినా అంతా సహక రించాలి. అంతటి బృహత్తర కార్యక్రమాన్ని వాళ్ళు తలపెట్టినప్పుడు  మనం వాళ్ళని ఉత్తచేతులతో పంపిస్తే పాపంకదూ! ఓ వెయ్యి రూపాయలు తక్కువ కాకుండా రాయండి" అంది అలివేణి  దగ్గరకొచ్చి.

ఆ మాటతో రసీదు పుస్తకం ఇస్తూ ఎంతో ఆశగా చూసారు వచ్చినవాళ్ళు.

"పిచ్చిదానా! వారు తలపెట్టిన ఈ మహాయజ్ఞానికి వెయ్యి రూపాయలు ఏం సరిపోతాయే" అన్నాడు హనుమంతు.

భర్త తను అన్నదానికంటే ఎక్కువ మొత్తంలో విరాళమివ్వడానికి సిద్ధపడుతున్నాడని తెలిసి ఎంతగానో సంతోషించింది అలివేణి.

"యాత్రికుల కోసం మీరెన్ని అంత స్తుల భవనం కట్టాలనుకుంటున్నారు" అడిగాడు హనుమంతు.

"మూడు" ఠక్కున సమాధానమిచ్చాడు వాళ్ళలో ఒకడు.

"ఒక్కో అంతస్తుకి ఎంత అవుతుందని మీ అంచనా?"

"ఎంతలేదన్నా పదిహేను లక్షలవుతుంది"

"అయితే నేను మూడో అంతస్తు కట్టించే పూర్తి బాధ్యత తీసుకుంటాను సరేనా?" అన్నాడు హనుమంతు. పెనిమిట మాటలకు ఆనందంతో ఉప్పొంగిపోయింది అలివేణి.

వెంటనే రసీదు పుస్తకం అందించారు వాళ్ళు.

"ఊహు ఇప్పుడు కాదు మీరు రెండతస్తులు వేసేకా నన్ను కలవండి, మూడో అంతస్తు నేను దగ్గరుండి కట్టిస్తాను"

ఆ మాటకు వాళ్ళు ఏమనుకున్నారో ఏమో మరి కిమ్మన కుండా జారుకున్నారు. తర్వాత వాళ్ళు మరి రాను లేదు. తను ఆ అంతస్తు కట్టనూ లేదు.

**(4-10-2007 ఆంధ్రభూమి వీక్లీ)**

పెనిమిటి మాటలు విన్నదేమో "అదేమిటండీ అలా అంటారు. మంచి పని ఎవరు ఎక్కడ చేసినా అంతా సహక రించాలి. అంతటి బృహత్తర కార్యక్రమాన్ని వాళ్ళు తలపెట్టినప్పుడు మనం వాళ్ళని ఉత్తచేతులతో పంపిస్తే పాపంకదూ! ఓ వెయ్యి రూపాయలు తక్కువ కాకుండా రాయండి" అంది అలివేణి దగ్గరకొచ్చి.

ఆ మాటతో రసీదు పుస్తకం ఇస్తూ ఎంతో ఆశగా చూసారు వచ్చినవాళ్ళు.

"పిచ్చిదానా! వారు తలపెట్టిన ఈ మహాయజ్ఞానికి వెయ్యి రూపాయలు ఏం సరిపోతాయే" అన్నాడు హనుమంతు.

భర్త తను అన్నదానికంటే ఎక్కువ మొత్తంలో విరాళమివ్వడానికి సిద్ధపడుతున్నాడని తెలిసి ఎంతగానో సంతోషించింది అలివేణి.

"యాత్రికుల కోసం మీరెన్ని అంత స్తుల భవనం కట్టాలనుకుంటున్నారు" అడిగాడు హనుమంతు.

"మూడు" ఠక్కున సమాధానమిచ్చాడు వాళ్ళలో ఒకడు.

"ఒక్కో అంతస్తుకి ఎంత అవుతుందని మీ అంచనా?"

"ఎంతలేదన్నా పదిహేను లక్షలవుతుంది"

"అయితే నేను మూడో అంతస్తు కట్టించే పూర్తి బాధ్యత తీసుకుంటాను సరేనా?" అన్నాడు హనుమంతు. పెనిమిట మాటలకు ఆనందంతో ఉప్పొంగిపోయింది అలివేణి.

వెంటనే రసీదు పుస్తకం అందించారు వాళ్ళు.

"ఊహు ఇప్పుడు కాదు మీరు రెండతస్తులు వేసేకా నన్ను కలవండి, మూడో అంతస్తు నేను దగ్గరుండి కట్టిస్తాను"

ఆ మాటకు వాళ్ళు ఏమనుకున్నారో ఏమో మరి కిమ్మన కుండా జారుకున్నారు. తర్వాత వాళ్ళు మరి రాను లేదు. తను ఆ అంతస్తు కట్టనూ లేదు.

**(4-10-2007 ఆంధ్రభూమి వీక్లీ)**